మరోసారి గెలుపు ఖాయం

జంగ్ తెలంగాణ 2023

బోడుప్పల్: తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం మరోసారి గెలుపు ఖాయమని మేడ్చల్ నియోజకవర్గ అభ్యర్థి చామకూర మల్లారెడ్డి అన్నారు. బోడుప్పల్‌లో ఆదివారం నిర్వహించిన బైక్ ర్యాలీ కార్యక్రమానికి కి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పేద, మధ్య తరగతుల సంక్షేమానికి ఎన్నో పథకాలు ప్రవేశపెట్టినట్లు వెల్లడించారు. కార్యక్రమంలో బోడుప్పల్ మేయర్ సామల బుచ్చి రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మంద సంజీవ్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి మీసాల కృష్ణ, కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



ప్రజలకు అభివాదం చేస్తున్న చామకూర మల్లారెడ్డి

ఇంటింటి ప్రచారం



సాయినగర్‌లో ప్రచారం నిర్వహిస్తున్న మర్రి రాజశేఖర్‌రెడ్డి

గౌతంనగర్: మల్కాజిగిరిలో బీఆర్ఎస్ పార్టీ గెలుపు ఖాయమని మల్కాజిగిరి అభ్యర్థి మర్రి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం గౌతంనగర్ డివిజన్ పరిధిలోని స్థానిక కార్పొరేటర్ మేకల సునీత రాముయాదవ్ ఆధ్వర్యంలో సాయినగర్, సంతోష‌నగర్ తదితర ప్రాంతాలలో ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ పార్టీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ టిఎస్. క్రిష్ణగౌడ్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీదే అధికారం: మైనంపల్లి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మైనంపల్లి

మల్కాజిగిరి: తెలంగాణలో కాంగ్రెస్ పార్టీదే అధికారమని మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు అన్నారు. ఆనంద్‌బాగ్ రెసిడెన్స్ వెల్ఫేర్ అసోషియేషన్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పది సంవత్సరాల బీఆర్ఎస్ పాలనతో ప్రజలు విసిగిపోయారన్నారు. ప్రజా సంక్షేమ పథకాలు అమలు చేస్తామంటూ ప్రజలను మభ్యపెట్టడమే తప్ప ఆచరణ రూపంలో లేదన్నారు.ప్రజలు తగిన రీతిలో బుద్ధి చెబుతారన్నారు.

బీఆర్ఎస్‌లో పలువురి చేరిక



గౌతంనగర్‌లో ర్యాలీలో పాల్గొన్న మర్రి రాజశేఖర్‌రెడ్డి

గౌతంనగర్: ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన ప్రజా సంక్షేమ పథకాలకు ఆకర్షితులై గౌతంనగర్‌కు చెందిన మల్కాజిగిరి మాజీ కౌన్సిలర్, అమీర్‌పేట్ మాజీ కార్పొరేటర్ వెంకట రమణ (రాఘవన్) ఆదివారం తన అనుచరులతోపాటు వేలాది మందితో మల్కాజిగిరి బీఆర్ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. అనంతరం ఆనంద్‌బాగ్ నుండి ఉత్తంనగర్, దయానంద్‌నగర్, గౌతంనగర్, మల్లికార్జుననగర్, హనుమాన్‌పేట్ మీదుగా 3 వేల మందితో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా గౌతంనగర్ ప్రధాన కూడళ్ళలో గులాబిమయంగా మారింది. ఈ సందర్భంగా మర్రి రాజశేఖర్‌రెడ్డికి గౌతంనగర్ ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ఎంబీసీ కార్పొరేటర్ చైర్మన్ నందికంటి శ్రీధర్, మల్కాజిగిరి సర్కిల్ ఇంచార్జి ఆర్. జితేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జీకే దంపతులు చేరిక..



అల్వాల్: నేరేడ్‌మెట్‌కు చెందిన మాజీ కార్పొరేటర్, బీజేపీ నేతలు జీకే శ్రీదేవి, జీకే హన్మంతరావులు ఆదివారం మల్కాజిగిరి బీఆర్ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో మంత్రి కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. మల్కాజిగిరి అభ్యర్థి మర్రి రాజశేఖర్‌రెడ్డి గెలుపుకు కృషి చేయాలని జీకే దంపతులకు మంత్రి కేటీఆర్ సూచించారు. కార్యక్రమంలో ఎంబీసీ చైర్మన్ నందికంటీ శ్రీధర్, నాయకులు మధుసూదన్ రెడ్డి, ఉపేందర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్ పార్టీలో..



అల్వాల్: మల్కాజిగిరి ప్రజలు కాంగ్రెస్ పార్టీని రోజు రోజుకూ ఆదరిస్తున్నారని మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు అన్నారు. ఆదివారం నేరేడ్‌మెట్ డివిజన్ యాప్రాల్‌కు చెందిన కుతాడి గోపీనాథ్ ఆధ్వర్యంలో కుతాటి టింకు, పవన్, టింకుయాదవ్, రాజేష్, రాము, గజేందర్ యాదవ్, సందీప్, నిరంజన్, శివ, వికాస్, జనార్ధన్, తిలకకేతన్‌ల తోపాటు సుమారు 100 మంది బీఆర్ఎస్, బీజేపిలకు చెందిన యువత ఎమ్మెల్యే మైనంపల్లి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో మోతే సాయికుమార్, చిత్రగోకుల్, చంద్రశేఖర్, అర్వ పాల్గొన్నారు.





బీఆర్ఎస్‌తో విసిగిపోయారు

కాంగ్రెస్ గ్యారంటీ పథకాలకు అద్భుత స్పందన ● ఉప్పల్ కాంగ్రెస్ అభ్యర్థి పరమేశ్వర్‌రెడ్డి

ఉప్పల్: సామాన్య కార్యకర్త నుంచి ఎన్నో అవకాశాలు కల్పించిన పార్టీకి రుణపడి ఉంటానని ఉప్పల్ కాంగ్రెస్ అభ్యర్థి మందుముల పరమేశ్వర్ రెడ్డి అన్నారు. ఈ మేరకు ఆదివారం ఆయన గాంధీ భవనంలో మన్సూర్ అలిఖాన్, ఏఐసీసీ కార్యదర్శి రోహిత్ చౌదరి చేతుల మీదుగా బీఫాంను అందుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉప్పల్ కాంగ్రెస్ అడ్డా అని నేతలు పార్టీలు మారితే క్యాడర్ అలాగే ఉందన్నారు. గడప గడపకు ప్రచారంలో ప్రజలు నీరాజనం పడుతున్నారని, బీఆర్ఎస్ పాలనతో విసిగి పోయి ఉన్నారన్నారు. ఉప్పల్ ఓటర్లు చైతన్య వంతులని, అన్నీ గమనిస్తున్నారన్నారు. భారీ మెజార్టీతో గెలుస్తున్నట్లు ఆయన ధీమా వ్యక్తం చేసారు. ఉప్పల్ లోని పలు డివిజన్లలో ఆయన పర్యటించి ఓటును అభ్యర్థించారు.



గాంధీభవన్‌లో బీ ఫారం అందుకుంటున్న ఉప్పల్ కాంగ్రెస్ అభ్యర్థి మందుముల పరమేశ్వర్‌రెడ్డి

కాంగ్రెస్ పార్టీతో అన్ని వర్గాలకుమేలు



ఉప్పల్ డివిజన్ స్వరూప్‌నగర్‌లోని చర్చిలో ప్రార్థనలు చేస్తున్న పరమేశ్వర్‌రెడ్డి

మల్లాపూర్: నాచారం డివిజన్ పరిధిలోని బాబానగర్, రాంరెడ్డినగర్, నాచారం విలేజ్‌లో కాంగ్రెస్ సీనియర్ నేత శ్రీకాంత్‌గౌడ్ ఇంటింటా ప్రచారం చేశారు. ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మందముల పరమేశ్వర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. గడపగడప తిరుగుతూ పార్టీ అధిష్టానం ప్రవేశ పెట్టిన ఆరు గ్యారంటీ పథకాలను వివరిస్తూ ప్రచారం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. రానున్న ఎన్నికల్లో ఉప్పల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు.

ఏ ప్రాంతానికి వెళ్లినా.. స్పందన



ప్రచారం నిర్వహిస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి మందముల పరమేశ్వర్‌రెడ్డి

రామంతాపూర్: రామంతాపూర్ పరిధిలోని పాలిటెక్నిక్ కళాశాల మధురానరగ్ పార్కుల్లో ఆదివారం ఉదయం ఉప్పల్ కాంగ్రెస్ అభ్యర్థి మందముల పరమేశ్వర్‌రెడ్డి వాకర్స్‌ను కలుసుకుని కాంగ్రెస్ పార్టీకే ఓటు వేయాలని కోరారు. గత పాలకులు డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు, దళిత బంధు, బీసీ బంధు, స్కీములు ఇస్తామని చెప్పి ప్రజలను మోసం చేశారన్నారు. తాను ప్రచారానికి నియోజకవర్గంలో ఏ ప్రాంతానికి వెళ్లిన ప్రజలు అనూహ్యంగా స్పందించి మద్దతు తెలుపుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నేతలు, వాకర్స్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌కు ప్రజలు బుద్ధి చెప్పాలి

మల్లాపూర్: ప్రజా సమస్యల పరిష్కారంలో బీఆర్ఎస్‌కు ప్రజలు ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని కాంగ్రెస్ సీనియర్ నేత నెమలి అనిల్ కుమార్ పిలుపునిచ్చారు. ఆదివారం మల్లాపూర్ డివిజన్ పరిధిలోని పలు కాలనీల్లో కాంగ్రెస్ అభ్యర్థి మందముల పరమేశ్వర్‌రెడ్డికి మద్దతుగా ఇంటింటి ప్రచారం చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికి డబుల్‌బెడ్ రూమ్ ఇళ్లు ఇస్తామని, నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వకుండా మోసం చేసి న బీఆర్ఎస్‌కి ఈ ఎన్నికల్లో గుణపాఠం చెప్పాలన్నారు.



ఆరు గ్యారెంటీ పథకాలను వివరిస్తూ ప్రచారం కొనసాగించారు. కాంగ్రెస్ నేతలు దంతూరి రాజుగౌడ్, కప్పెర సాయిగౌడ్, కోయకూర బాలరాజ్, శ్రీనివాస్, నెమలి సందీప్, మహేష్ నాయక్, జమీలాబేగం పాల్గొన్నారు.

మల్కాజిగిరి బరిలో ఆర్యవైశ్య సంఘం నాయకులు

మల్కాజిగిరి: మల్కాజిగిరి అసెంబ్లీ నియోజకవర్గం నుండి ఆర్యవైశ్య సంఘం తరుపున బరిలో ఉంటామని ఆర్యవైశ్య చైతన్య పోరాట సమితి అధ్యక్షుడు ప్రేం గాంధీ అన్నారు. ఆదివారం ఓల్డ్ మల్కాజిగిరిలోని కన్యకాపరమేశ్వరి ఆలయం ఆవరణలో ఆర్యవైశ్యుల రాజకీయ చర్చా వేదిక జరిగింది.ఈ సందర్భంగా పాల్గొన్న సంఘం నాయకులు మాట్లాడుతూ మల్కాజిగిరి నియోజకవర్గంలో సుమారు 33 వేల మంది ఓటర్లు ఉన్నారని ఏ రాజకీయ పార్టీ కూడా ఆర్యవైశ్యులను గుర్తించకపోవడం దురదృష్టకరమన్నారు. ఈ సారి రాజకీయ పార్టీలకు బుద్ధి చెప్పడానికి నేరుగా బరిలో దిగుతున్నామన్నారు. ఏకగ్రీవంగా రాచర్ల శ్రీనివాస్‌ను అభ్యర్థిగా ఎన్నుకున్నామని త్వరలోనే పూర్తి స్థాయి కార్యాచరణ ప్రకటిస్తామన్నారు. సమావేశంలో సంఘం చైర్మన్ అనుటెక్స్ రామక్రిష్ణ, అధ్యక్షుడు ఆకుల సుధాకర్, ట్రస్ట్ అధ్యక్షులు మాదంశెట్టి అశోక్ తదితరులు ఉన్నారు.



ఆర్యవైశ్య సంఘం నాయకులు సమావేశం

అన్ని డివిజన్లలో అభివృద్ధి పనులు చేశా



కాంగ్రెస్‌లో చేరుతున్న టీడీపీ నేత ఉదారి సత్యనారాయణ యాదవ్

గౌతంనగర్: మల్కాజిగిరి నియోజకవర్గంలో దీర్ఘకాలిక సమస్యలతోపాటు అన్ని డివిజన్లలో అభివృద్ధి పనులు చేశానని తమపై మల్కాజిగిరి ప్రజలకు ఉన్న నమ్మకాన్ని వమ్ము చేయనని ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ మల్కాజిగిరి అభ్యర్థి మైనంపల్లి హన్మంతరావు అన్నారు. ఆదివారం భవానినగర్‌కు చెందిన టీడీపీ సీనియర్ నాయకులు ఉదారి సత్యనారాయణ యాదవ్ మైనంపల్లి సమక్షంలో 100 మందితో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో మల్కాజిగిరి బీ–బ్లాక్ అధ్యక్షులు వెంకటేష్ యాదవ్, అసోషియేషన్ ప్రతినిధులు హేమంత్ కుమార్ పాల్గొన్నారు.

సుస్థిర సుపరిపాలన బీజేపీకే సాధ్యం

ఉప్పల్ బీజేపీ అభ్యర్థి ప్రభాకర్

రామంతాపూర్: పరిధిలోని శ్రీనగర్ కాలనీ పలువురు బీఆర్ఎస్ కాంగ్రెస్ నేతలు కార్యకర్తలు ఆదివారం బీజేపీ అభ్యర్థి ఎన్‌వీఎస్ఎస్ ప్రభాకర్ సమక్షంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ రాష్ట్రంలో సుస్థిర సుపరిపాలన అందించే సత్తా కేవలం ఒక్క బీజేపీకే ఉందన్నారు. ఉప్పల్ నియోజకవర్గంలో తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు జరిగిన అభివృద్ధి తప్ప బీఆర్ఎస్ హయాం లో నియోజకవర్గం పలు రంగాల్లో అ భివృద్ధి కుంటు పడిపోయిందన్నారు. కార్యక్రమంలో సీనియర్ బీజేపీ నేతలు జగన్ యాదవ్, వెంకట్‌రెడ్డి, మహేశ్వర్‌రెడ్డి, నాను సతీష్ తదితరులు పాల్గొన్నారు.



బీజేపీలో చేరుతున్న దృశ్యం

రెడ్డి సంఘం నూతన కమిటీ ఎన్నిక



నూతనంగా ఎన్నికైన టెలిఫోన్‌కాలనీ రెడ్డి సంఘం కమిటీ సభ్యులు

బోడుప్పల్: టెలిఫోన్ కాలనీ రెడ్డి సంక్షేమ సంఘం నూతన కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా వంగాల మనోహర్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా మల్లేపల్లి రవీందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా బొక్క రవీందర్ రెడ్డి, కోశాధికారిగా పులుగం శ్రీనివాస్‌రెడ్డి, సంయుక్త కార్యదర్శిగా దొడ్ల విజయభాస్కర్‌రెడ్డి, ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా సూదిరెడ్డి ధర్మేందర్‌రెడ్డి, పెద్దిరెడ్డి రామకృష్ణారెడ్డి, నిమ్మల బాల్‌రెడ్డి, పి. శేఖర్‌రెడ్డి ఎన్నికయ్యారు. ఈసందర్భంగా అధ్యక్షులు మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ రెడ్డిల సంక్షేమమే లక్ష్యంగా వారి అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానన్నారు.

చెక్ పోస్టులు పరిశీలించిన అధికారులు

ఉప్పల్: ఉప్పల్ నియోజకవర్గ ఎన్నికల వ్యయ పరిశీలకులు ప్రేమ్ ప్రకాశ్ మీన (ఐఆర్ఎస్)లు ఉప్పల్ ఎన్నికల అధికారులతో కలిసి ఆదివారం ఉప్పల్‌లోని పోలీస్ చెక్ పోస్టులను పరిశీలించారు. వాహన తనిఖీల వివరాలు, పట్టు బడ్డ నగదు, తదితర అంశాలు ఉప్పల్ ఇన్‌స్పెక్టర్ శ్రవణ్ కుమార్‌ను అడిగి తెలుసుకున్నారు. అలాగే పలు చోట్ల చెక్ పోస్టులను ఇతర అంశాలు పరిశీలించారు. రామంతాపూర్ పాలిటెక్నిక్ కళాశాలలో సెక్టోరల్ అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని పలు సూచనలు చేశారు.



చెక్ పోస్టులను పరిశీలిస్తున్న ఎన్నికల వ్యయ పరిశీలకులు ప్రేమ్ ప్రకాశ్ మీన

నాలుగు కిలోల గంజాయి స్వాధీనం



గంజాయి తరలిస్తున్న అంతరాష్ట్ర ముఠాను చూపిస్తున్న ఉప్పల్ ఎక్సైజ్ పోలీసులు

ఉప్పల్: గంజాయి తరలిస్తున్న అంతర్రాష్ట్ర ముఠాను ఉప్పల్ ఎక్సైజ్ పోలీసులు అదుపులోకి తీసుకుని రిమాండ్‌కు తరలించారు. ఉప్పల్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ చంద్రశేఖర్ గౌడ్ తెలిపిన మేరకు.. నాచారం చౌరస్తాలో గంజాయి తరలిస్తున్న సమాచారం అందుకున్న ఉప్పల్ ఎక్సైజ్ పోలీసులు ఆదివారం నాచారంలో మాటు వేసి ఉన్నారు. కర్నూలు జిల్లాకు చెందిన షేక్ ఫిరోజ్(26), తంగెళ్ల గిరీష్(22) ద్విచక్ర వాహనంపై అక్కడికి వచ్చారు. పోలీసులను చూడగానే పారి పోవడానికి ప్రయత్నించగానే అప్రమత్తమైన పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి నాలుగు కిలోల రెండు గంజాయి ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నారు. ఒరిస్సా నుంచి తీసుకు వచ్చి కందుల బాలకృష్ణకు, అదే ప్రాంతానికి చెందిన శ్రీకాంత్(26), తీగల చందు(21)లు విక్రయిస్తామని, వారు చిన్న చిన్న ప్యాకెట్లుగా చేసి అధిక ధరలకు విక్రయిస్తారని పోలీసులకు చెప్పారు. దీంతో వారిని కూడా అదుపులోకి తీసుకుని ఐదుగురు నిందితులను రిమాండ్‌కు తరలించారు. వారి వద్ద నుంచి నాలుగు కిలోల గంజాయి, ద్విచక్ర వాహనాన్ని స్వాదీనం చేసుకున్నారు.

కాంగ్రెస్, బీజెపీ మాటలకు మోసపోవద్దు

మల్కాజిగిరి: కాంగ్రెస్,బీజేపీ మాటలకు మోసపోవద్దని మల్కాజిగిరి బీఆర్ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. మల్కాజిగిరి డివిజన్‌లో మాజీ కార్పొరేటర్లు జగదీష్‌గౌడ్, మంజులగౌడ్‌ల ఆధ్వర్యంలో జరిగిన ప్రచారంలో ఆయన పాల్గొన్నారు.

రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ, దశాబ్దాల పాలన చేసిన కాంగ్రెస్ పార్టీ వలన తెలంగాణకు జరిగిన మేలు ఏమిలేదన్నారు.



ప్రచారంలో పాల్గొన్న మర్రి రాజశేఖర్‌రెడ్డి

విద్యార్థుల వినూత్న ఆవిష్కరణలు



హబ్సిగూడ: హబ్సిగూడలోని సెయింట్ జోసెఫ్ స్కూల్‌లో ఉడుముల ఆరోగ్యమ్మ జ్ఞాపకార్థం ఎగ్జిబిషన్ నిర్వహించారు. విద్యార్థులు మ్యాథమెటిక్స్, సైన్స్, ఇంగ్లీష్, జీకే తదితర అంశాల్లో నమూనాలను ఆవిష్కరించారు. విద్యార్థులు ప్రదర్శించిన వినూత్న ఆవిష్కరణలు ఆకట్టుకున్నాయి. స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు థెరిస్సా, ఉపాధ్యాయులు సబేరా, శ్రీలత, శైలజ తదితరులు పాల్గొన్నారు

ఉద్యమ ఆకాంక్షలను నెరవేర్చేవారికి మద్దతు

మల్లాపూర్: తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షలను నెరవేర్చేవారికి టీయూజెఏసీ మద్దతు ఉంటుందని తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ చైర్మన్ నల్లా రాధాకృష్ణ అన్నారు. ఆదివారం నాచారంలోని టీయూజేఏసీ కార్యాలయంలో తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ, దళిత సంఘర్షణ సమితి ఉప్పల్ నియోజకవర్గం కమిటీల సంయుక్తాధ్వారంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశాన్నికి ముఖ్య అతిథిగా నల్లా రాధకృష్ణ హాజరై మాట్లాడారు. ఏ పార్టీకి మద్దతు ఇచ్చేంది త్వరలోనే ప్రకటిస్తామని తెలిపారు.

కాలనీ నూతన కమిటీ ఎన్నిక



బోడుప్పల్: శివపురి ఎన్‌క్లేవ్ ఫేస్ 4 నూతన కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికల ముఖ్య సలహాదారులు మంగళపల్లి రమేష్, రవికుమార్, నామా బాబు రావు, కాలనీ పెద్దల సముక్షంలో ఎన్నికలు నిర్వహించారు. కాలనీ అధ్యక్షులుగా నస్పూట రాజేశ్వర్, ప్రధాన కార్యదర్శిగా కూరెళ్ల నరిసింహాచారి ఎన్నికయ్యారు.

మహిళలకు కుట్టుమిషన్ల పంపిణీ



మల్లాపూర్: మహిళలు ఆర్థికంగా ఎదగాలని ఎక్స్‌ట్రా మైల్ ఫౌండేషన్ వ్యవస్థపకులు నాగ మోహన్ అన్నారు. స్వయం ఉపాధి కల్పన ప్రాజెక్టులో భాగంగా మల్లాపూర్‌లో నెల రోజుల పాటు టైలరింగ్‌లో ఉచితంగా శిక్షణ ఇచ్చారు. దాతలు పద్మ, ఫణేష్ కోనేరు, కోటేశ్వరరావుల సహకారంతో మహిళలకు కుట్టు మీషన్‌లను ఆదివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో సబల కేంద్రం హెడ్ నరేందర్, కో ఆర్డినేటర్ సరిత తదితరులు పాల్గొన్నారు.

హైటెక్‌సిటీ 147 రూట్ పునరుద్ధరణ

కాప్రా: టీఎస్ఆర్టీసీ కుషాయిగూడ డిపో పరిధిలోని నడిచే 147 రూట్ బస్సును పునరుద్ధరించినట్లు డిపో మేనేజర్ చంద్రకాంత్ తెలిపారు. ఐటీ ఉద్యోగులతో పాటు ప్రయాణికుల సౌకర్యార్థం మీర్‌పేట్ హెచ్‌బీ కాలనీ నుంచి కొండాపూర్ వరకు రెండు నూతన సర్వీసులను పునరుద్ధరించినట్లు తెలిపారు. హెచ్‌బీకాలనీలో ఉదయం 7.20 గంటలకు బయలుదేరి ఈసీఐఎల్, నేరేడ్‌మెట్, లాల్‌బజార్, ఖార్ఖానా, జేబీఎస్, ప్యారడైజ్, బేగంపేట్, పంజాగుట్ట, ఎల్వీప్రసాద్ హస్పిటల్, జూబ్లీహిల్స్ చెక్‌పోస్టు, హైటెక్‌సిటీ, కొత్తగూడ మీదుగా ఉదయం 9 గంటలకు కొండాపూర్‌కు చేరుకోనున్నట్లు తెలిపారు. హెచ్‌బీకాలనీ నుంచి బయలుదేరు వేళలు ఉ. 7.20, ఉ. 7.30, ఉ. 10.45, ఉ. 11.45, మధ్యాహ్నం 2.50, సాయంత్రం 6.10 గంటలకు, తిరిగి కొండాపూర్ నుంచి ఉ. 9, ఉ. 10, మధ్యాహ్నం 12.45, మ. 1.40, సా. 4.20, సా. 6 గంటలకు బయలుదేరనున్నట్లు తెలిపారు. ప్రయాణీకుల రద్దీని దృష్టిలో పెట్టుకుని ఇదే రూట్లో మరిన్ని బస్సు సర్వీసులు పెంచనున్నట్లు తెలిపారు.

కనుల పండువగా బొడ్రాయి పున:ప్రతిష్ట

కీసర: కీసరలో నాభిశిల (బొడ్రాయి) పునఃప్రతిష్ట మహోత్సవ ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో శనివారం నాభిశిల పునఃప్రతిష్ట కార్యక్రమాన్ని పండితులు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ నాయకపు మాధురి వెంకటేష్ దంపతులు, పన్నాల బుచ్చిరెడ్డి, ఎంపీటీసీసభ్యుడు తటాకం నారాయణ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ గెలుపు తథ్యం

అల్వాల్: మల్కాజిగిరి బీఆర్ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిస్తామని అల్వాల్ డివిజన్ కార్పొరేటర్ చింతల శాంతి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఆదివారం ఆమె అల్వాల్‌లోని ఎంఈఎస్ కాలనీ, శ్రీనివాసనగర్ కాలనీ తదితర ప్రాంతాలలో మర్రి రాజశేఖర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్, జోలీ సుధీర్, సుభాష్, సూర్య ప్రకాష్‌రెడ్డి, ప్రేంకుమార్, నిర్మళరెడ్డి, మాధవి తదితరులు పాల్గొన్నారు.



ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్‌రెడ్డి

ఆత్మ గౌరవ సభను విజయవంతం చేద్దాం

రామంతాపూర్: హైదరాబాద్‌లోని లాల్‌బహదూర్ స్టేడియంలో బీజేపీ ఆధ్వర్యంలో ఈనెల 7న ప్రధానమంత్రి నరేంద్రమోదీ పాల్గొనే బీసీ ఆత్మ గౌరవ సభలో విజయవంతం చేయాలని రాష్ట్ర బీజేపీ ఓబీసీ అధికార ప్రతినిధి వేములకొండ సోమశేఖర్‌గౌడ్ ఆదివారం నిర్వహించిన సమావేశంలో పేర్కొన్నారు. బడుగు, బలహీన వర్గాల వారు రాజకీయంగా ఎదగడానికి బీసీలను ముఖ్యమంత్రిగా రాజ్యాధికారం చేపట్టడానికి భారతీయ జనతా పార్టీ నిర్వహిస్తున్న ఈ సమావేశానికి రాష్ట్రంలో బీసీ సంఘాలన్నీ హాజరు కావాలని ఆయన కోరారు.